ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★★
Regd: A-394

అంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-00
నెలకు	రు. 2-85	రు. 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110208

అంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం 12 నెలలు	"	3-00
కంపెనీలు. టెండరు. కోర్టు నోటీసులు	"	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4-00

సంపుటి: 2 సంచిక: 38 ★ సికిందరాబాద్, 10-11-1961 శుక్రవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

కాంగ్రెస్, పి. ఎస్. పి. లతో కేరళ ముస్లింలీగ్ తెగతెంపులు

స్పీకర్ పదవికి రాజీనామా ఇవ్వాలని శ్రీ కోయాకు ఆదేశం

నదీజలాల సమస్యపై అవసరమైతే మంత్రివర్గం రాజీనామా

తెన్నేటి విశ్వనాథం సూచన

హైదరాబాదు, నవంబరు 9

మళ్ళీ పార్లమెంటు సమావేశాలు జరగబోతే ముందుగా ఆంధ్ర వ్యవహారాలపై పార్లమెంటు సభ్యుల సమావేశం జరపి దాంలో కృష్ణా గోదావరి నదీజలాల వివాదంపై పూర్తి వివరాలను వారికి అందజేయాలని వ్యవసాయశాఖ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం పట్టికర్మాన్నుమంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణ రాజు సూచించారు.

మన రాష్ట్ర పార్లమెంటు సభ్యులందరూ పండిత నెహ్రూను వందర్శించి నదీజలాలపై ఇరుక్కొన్న న్యాయసమ్మతమైన 1951 నవంబరు 1 ఒప్పందాన్ని నవరించవలసి కోరాలి వారిని నెహ్రూకూడా ఈ విషయంలో న్యాయం చేకూర్చకపోతే వారందరూ తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని అవసరమైతే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం కూడా ఈ విషయంలో రాజీనామా ఇవ్వాలని శ్రీ తెన్నేటి సూచించాడు.

1951 నవ్వందంలోని న్యాయ సూత్రాలు అన్యాయమని పేర్కొంటూ ఒక వక్కటి ఆంధ్రప్రదేశ్ న్యాయవాదులు తయారు చేయగా కోర్టు న్యాయవాదుల సమావేశంలో మాట్లాడారు. వదుల దిగువ ప్రాంతాలవారికి అన్యాయంకలిగించే విధంగా దిగువ ప్రాంతాలవారు ఆ నీటిని ఉపయోగించుకోవడానికి అనుమతి ఇవ్వరాదన్నారు.

వాస్తవ విదూర సహదారం ఆధారంపై 1951 నవ్వందం రూపొందించరని బుజువు అయితే తప్ప దాని నవరణను అంగీకరించరాదని హెచ్చరించారు.

నదీజలాల వంపిణీ చేసేటప్పుడు స్వల్ప వ్యయంతో అధికోత్పత్తి సాధించడానికి అవకాశం గల ప్రాజెక్టులు నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు నిర్మాణం మంచి దిగువకి చేసుకోకుండా. అధికోత్పత్తి సాధించడంలో నదీజలాలను ఏలా వినియోగించుకోవాలో నిపుణులు జరపాలన్నారు.

మహారాష్ట్ర, మైసూరు ఇంజనీరు సమర్పించిన నివేదికలకు ప్రాధాన్యం ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల నివేదికలను గుల్లాతివంతం శ్రద్ధగా పరిశీలించ లేదని విమర్శించారు.

రానున్న ఎన్నికలలో అధికారపక్ష అభ్యర్థులను ప్రతిఘటించడానికి పార్టీ కార్యవర్గ నిర్ణయం

కాలికట్, నవంబరు 9

కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీలతో తెగతెంపులు చేసుకోవాలని కేరళ రాష్ట్ర ముస్లింలీగ్ కార్యవర్గం నేడు నిర్ణయించినది.

ఈ నిర్ణయాన్ని పురస్కరించుకొని మంజెరి, కొట్టాయం, పొన్నాని, మలప్పురం పార్లమెంటరీ నియోజకవర్గాల నుంచి పోటీ చేయటానికి రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలోను కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించటానికి కాంగ్రెస్‌తో కలిసి తమను వ్యతిరేకించాలన్న ఒప్పందాన్ని ఏ ఎస్. పి అనుకూలపరచ బూనుకొన్న పక్షంలో పి. ఎస్. పి కూడా వ్యతిరేకించటానికి కార్యవర్గం నిర్ణయించినది.

రాష్ట్ర అసెంబ్లీలో లీగ్ పక్షం సభ్యులు ఐక్యసంఘటన నుంచి విడిపోయి ప్రతిపక్ష బెంచీలలో కూర్చోవాలని కార్యవర్గం ఆదేశించినది.

కేరళ అసెంబ్లీ స్పీకర్ రాగానున్న శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయాను ఆ పదవికి రాజీనామా ఇవ్వాలని కార్యవర్గం కోరినది. శ్రీ కోయా ముస్లింలీగ్ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి "వ్యక్తి తుగా" స్పీకర్ పదవికి పోటీచేసి కాంగ్రెస్, పి. ఎస్. పి. మద్దతుతో ఎన్నికైనవిషయం పాఠకులకు విదితమే.

నేటి సమావేశానికి రాష్ట్ర ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాఖి తంగల్ అధ్యక్షత వహించారు. జాతీయ ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రత్యేకాహ్వానంపై ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశ కార్యక్రమాన్ని ఆయనే నిర్వహించారు.

సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమై రాత్రి 8.30 గంటలకు ముగిసినది.

ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులను లేదా తమపార్టీ మూలసిద్ధాంతాలపట్ల వ్యతిరేకత లేని ఇతర అభ్యర్థులను బలపరచటానికి కార్యవర్గం నిర్ణయించినది.

స్పీకర్ రాజీనామాను కోరే తీర్మానాన్ని కార్యవర్గం లాంఛనంగా ఆమోదించేముందు శ్రీ బఫాఖి తంగల్ శ్రీ మహమ్మద్ కోయాతో టెలిఫోన్‌పై సంభాషణలు జరిపారు. (ఏ. టి. ఐ.)

స్పీకర్ పదవికి నేడే శ్రీ కోయా రాజీనామా

త్రివేండ్రం, నవంబరు 9

కేరళ అసెంబ్లీ స్పీకర్ శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా రేపు డిప్యూటీ స్పీకరుకు తమ రాజీనామాను అందజేయ దలచినట్లు నేటి రాత్రి ఇక్కడ వ్రకటించారు.

కేరళ ముస్లింలీగ్ కార్యవర్గ సమావేశం ఆదేశాన్నను సరించి శ్రీ కోయా ఈ విధంగా స్పీకర్ పదవికి రాజీనామా ఇస్తున్నారు.

పి. టి ఐ. విలేకరితో మాట్లాడుతూ శ్రీ కోయా ఆవశ్యకమైన సంఘటన జరగనే టరిగిందని అన్నారు "ముస్లింలీగ్ ఆదేశంపైనే నేను స్పీకర్ పదవిని అంగీకరించాను, ఇప్పుడు ముస్లిం లీగ్ ఆదేశం పైనే దానికి రాజీనామా ఇస్తున్నాను"

రాజ్యాంగం 179 (బి) ఆర్టికిల్ నవసరించి తమ డిప్యూటీ స్పీకరుకు తన రాజీనామాను సమర్పించ నలసి ఉంటుందని శ్రీ కోయా అన్నారు, రాజీనామా సమర్పించిన రేపు అధికార నివాస గృహం నుంచి మకాం మార్చవలసిన అవసరం కూడా ఆయన అన్నారు.

పి. సి. సి. అధ్యక్షుని వ్యాఖ్యా

ముస్లింలీగ్ నిర్ణయంపై వ్యాఖ్యానం చేయా కేరళ పి.సి.సి. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయర్ ఇలా అన్నారు అధికార పదవులలో అన్ని విధాల సంబంధాలను తెగతెంపులు చేసుకో వాటి ద్వారా తమపార్టీకి, తమ మతం వారికి బాగా సేవ చేయగలమని ముస్లింలీగ్ వారు భావించినట్లయితే అలా చేయటానికి వారికి సంపూర్ణ స్వేచ్ఛ ఉన్నది. కాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు."

ఈక్వెడార్‌లో నూతన ప్రభుత్వం

క్విటో, నవంబరు 9

ఈక్వెడార్ నూతన అధ్యక్షుడు కార్లాస్ జులియో అరొసిమెనా తన ప్రభుత్వాన్ని నేడు ఏర్పాటు చేశారు. కన్సర్వేటివ్ రాజకీయ వేత్త డాక్టర్ నెసెస్టాటిఫోన్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు

ఆ పంతృప్తి చెందిన కన్సర్వేటివ్ పక్షులు ప్రాన్సిస్కో తమారిజ్ వెలాస్కిన్‌ను స్థానం రక్షణ మంత్రిగాను, లిబరల్ పక్షుడు డాక్టర్ తియోడోర్ అల్వారాడో ఒలియాను ఆర్థిక మంత్రిగాను నియమించారు

మొన్నటితో సమాప్తమైన దొమ్మీలలో 29 మంది మరణించారు అనేక వందల మందికి గాయాలైనవి. అధ్యక్షుడు జోసె వెలాస్కో ఇబర్రా రాజీనామా తర్వాత ఈ కొట్లాటలు ప్రారంభమయినవి.

అసెంబ్లీ సమావేశాలు డిశంబర్ 1 కి వాయిదా

హైదరాబాదు నవంబరు 9

నవంబరు 23 వతేదీ ప్రారంభం కావలసిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శీతాకాలపు సమావేశాన్ని డిశంబర్ 1 వ తేదీకి వాయిదా వేశారు.

అసెంబ్లీలోని వ్రతిపక్షాల నాయకులు శ్రీ గౌతు లచ్చన్న సూచనపై యిలా వాయిదా వేయ బడ్డగింది. నవంబరు నెలఖరులో అగ్రాలో అఖిలభారత స్వతంత్ర పార్టీ మహాసభకు ఆంధ్రపార్టీ ప్రతినిధులు హాజరు కావడానికి వీలుగా ఆసెంబ్లీ సమావేశాన్ని వాయిదా వేయాలని శ్రీ లచ్చన్న గారు సూచించిన సూచనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించి అసెంబ్లీ సమావేశాన్ని డిశంబర్ 1 కి వాయిదా వేశారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, నెప్టెంబరు 9

ప్రారంభధర	34.40
ముగింపుధర	34.27

థాయిలాండ్ రాకుమారుడు ప్రేమ్ పురబత్ రాకుమారి ప్రేమ్ రెండు రోజుల పర్యటనపై నవంబరు 9వ తేదీ నాడు హైదరాబాద్ వచ్చినప్పుడు విమానాశ్రయంలో తీసిన ఫోటో.

లక్ష్యాలలో సామ్యమే మైత్రికి మూలం

ఇండియా, అమెరికా సంబంధాలపై ప్రధాని నెహ్రూ అభిభాషణ

వాషింగ్టన్, నవంబరు 9

గతచరిత్ర, లక్ష్యాలు, ఆదర్శాలలోసామ్యం భవిష్యత్తుపై దృష్టి ఇండియా, అమెరికా దేశాలను సత్యతా, సహకారాలపై పురికొల్పినవని భారత ప్రధాని నెహ్రూ నిన్నరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ మాట్లాడారు.

ఇండియా అమెరికా సంబంధాలను పేర్కొంటూ ఐక్యరాజ్య సమితిలో ఏదో ఒక ప్రత్యేకాంశంపై మేము ఏకీభవించాలనేది అంతగా ముఖ్యంకాదనీ డీన్‌రస్క్ అన్నారు. సమితి ద్వారాలో సూలంగా వర్తితమైన ప్రపంచ మే రెండుదేశాలకు లక్ష్యమనేది. రెండుదేశాలు ఆదార్శాలకు బద్ధమై ఉన్నాయనేదే ముఖ్యమైన విషయమని డీన్‌రస్క్ వివరించారు.

అనేకభావాల సంబంధం రీత్యా ఒకే విధమైనదేయాన్ని కలిగి ఉన్నకారణంగా వేటిప్రపంచ రంగాలలో ఈ రెండు మైత్రితో భాగస్వాములుగా ఉండకలిగినదని డీన్‌రస్క్ అన్నారు.

మహాత్మా గాంధి నందేశంపట్ల అమెరికా గౌరవభావాన్ని గురించి డీన్‌రస్క్ పేర్కొనగా అమెరికా స్వాతంత్ర్య పోరాటంరోజులలోని అదేశాలు ప్రపంచ నాయకుల నుంచి ఇండియా పొందిన ఉత్తేజం గురించి ప్రధాని నెహ్రూ ప్రశంసాపూర్వకంగా వర్ణించారు.

హ్యూం అమెరికా అధ్యక్షుడైన బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఆత్మకథ ప్రదర్శనమ్ దాన ప్రకటిస్తూ డీన్‌రస్క్ ప్రధాని నెహ్రూకు కానుకగా సమర్పించారు

అమెరికా మైత్రి, అదనపు విషయంలో పూర్వపు పద్ధతులలో తమకు కలిగిన అభిప్రాయాలు ఈసారి పర్యటనలో మరింత దృఢ పడినవని ప్రధాని నెహ్రూ అన్నారు.

కొన్ని సందర్భాలలో అమెరికన్లతో ఏకీభవించలేక పోయినప్పటికీ అమెరికన్ రాజ్యాంగంలో పొందు పరచబడిన కొన్ని ఆదర్శాలను, భారత రాజ్యాంగంలో స్వీకరించటం జరిగినదనీ, వాటి దన్నాను, దాపరికం లేని మైత్రి, ఆదర భావాల దృష్ట్యాను అమెరికన్లు భారత ప్రజలకు సన్నిహితులని ప్రధాని నెహ్రూ అన్నారు

లెంజిమన్ ఫ్రాంక్లిన్ మాట్లలో కొన్ని గాంధి మహాత్ముడికునుంకు కొని వస్తాయని డీన్‌రస్క్ అన్నారు.

అమెరికావలెనే భారత దేశంకూడా పెక్కు దూరభూములనుంచివచ్చిన ప్రజలను ఇముడుకొన్నదనీ కాని దీనికి శతాబ్దాల కాలం పట్టినదనీ ప్రధాని నెహ్రూ అన్నారు

భారత భాషల్ పంచమానాలను ప్రధాన ఆధునికాలను మేళమి చేయటమేదేశ రాజకీయ వేత్తల సమస్య అని అన్నారు.

గోవాపై పోర్చుగల్‌కు అంతిమ హెచ్చరిక

లోక్‌సభకు అనధికార తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 9

గోవా, దామన్, దయ్యూలనుంచి విక్రమ్ మిలాలను పోర్చుగీసు అంతిమ హెచ్చరిక చేయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని అనధికార తీర్మానంపై లోక్‌సభ నవంబర్ 24 వ తేదీన చర్చ జరపగలనని ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ప్రకటించారు.

ఈ తీర్మానానికి అనధికార కార్యక్రమాన్ని నిర్ణయించటానికి సంబంధించిన కమిటీలో ప్రథమ స్థానం లభించినది.

రంపపితూరీ వీరుని వారసునకు ప్రభుత్వ పింఛను

హైదరాబాదు, నవంబరు 9

బాడాలు నిలబడుతోనే వివవం పొందిన కొన్ని సంవత్సరాల పాటు బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు సింహస్వప్నంగా మసలిన అల్లూరి సీతారామరాజు వంశానికి చెందిన ఏకైక వారసుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (మంత్రి అల్లూరి కాదు)కు నెలకు రు 10 ల పింఛను యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిన్న నిర్ణయించింది.

మద్రాసు, బొంబాయి ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

డ్రైవర్, ఇద్దరు ఫైర్‌మన్ల దుర్మరణం. ఎనమండుగురికి గాయాలు

మద్రాసు నవంబర్ 9

మద్రాసు నుంచి బొంబాయి వెళ్లే జనతా ఎక్స్‌ప్రెస్‌కు ఈ వేళ తెల్లవారు ఝామున గం 2-54 లకు గుంతకల్లు-రాయచూరు సెక్షన్‌లోని కోసిగి స్టేషన్ వద్ద ప్రమాదం సంభవించింది.

ఇంజన్ డ్రయివరు, ఇద్దరు ఫెర్మన్‌లు ప్రమాదం జరిగిన స్థలం అక్కడికక్కడే మ్రగ్గారు.

అదే రైలులో ప్రయాణిస్తున్న వలుగురు రైల్వే ఉద్యోగులతోసహా మొత్తం ఏడుగురికి దెబ్బలు తగిలాయి.

గాయపడినవారిలో ఒక రైల్వే ఉద్యోగి ఒక ప్రయాణికుని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని తెలిసింది. జనతా ఎక్స్‌ప్రెస్ కోసిగి స్టేషన్‌లోకి వస్తూంగా యీ ప్రమాదం సంభవించినట్లు గుంతకల్లు రీజనల్ మానేజరు పి. వేదిక్ విలేకరులకు తెలిపారు.

ఈ ఎక్స్‌ప్రెస్ ఇంజను ఇనుప తెన్నెలో ఇరుక్కొనగా ఇంజను, టెండరు అనుకొనవున్న రెండు పార్శిలు వ్యాగనులు ఒక ప్రయాణికులపెట్టె బట్టాలు తగ్గడం జరిగింది

దెబ్బలు తగిలినవారికి వెంటనే అక్కడికక్కడే వ్రథమ చికిత్స చేశారు.

ఈ రైలు ప్రమాదం వల్ల మద్రాసు బొంబాయి నగరాల మధ్య సరాసరి రైలు ప్రయాణాలకు అంతరాయం కలుగలేదు. కాని యీ జనతా ఎక్స్‌ప్రెస్ మాత్రం అరువు వగరగంటలు ఆలస్యంగాబొంబాయిచేరును

ఉత్తమ పంచాయితీలకు బహుమతులు

ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 9

జిల్లాకు, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయితీలను నిర్ణయించి, వాటికి బహుమతులు ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది ఈ బహుమతుల నిర్ణయం పంచాయతీల పర్యవేక్షణను బట్టి జరుగుతుంది

జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీకి రూపాయలూ, జిల్లాలో ఉత్తమంగా నిర్ణయించిన దానికి రు 5 లేలూ, రాష్ట్రంలో కెల్లా ఉత్తమోత్తమంగా నిర్ణయమయ్యే పంచాయితీకి రు. 15 వేల బొమ్మన బహుమతులు ఇస్తారు.

ఈ నిర్ణయాలు సంయుక్త జిల్లాకుపాయిలో సమాజాభివృద్ధి అధికారి, సమితి అధ్యక్షుడు, జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయి ఉత్తమ పంచాయితీగా నిర్ణయించే సమయంలో కలెక్టరు, వ్యవసాయాభివృద్ధి డిప్యూటీ డైరెక్టరూ సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర స్థాయి నిర్ణయానికి సమయంలో పశుసంవర్ధక శాఖ కార్యదర్శి పంచాయితీరాజ్ కమీషనర్ ఎ జిల్లాకు కార్యదర్శులు సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఢిల్లీలో రష్యన్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ నవంబరు 9

మూడో అంచు ఉద్యోగాలను జరుపుతున్నందుకు రష్యా సర్వసత్తాక సమాజ 60 మంది రిక్షా కార్మికులు నేడు ఇక్కడ రష్యన్ రాయబారి కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు-పి. టి. ఐ.

శ్రీ కృష్ణమీనన్ స్వదేశాగమనం

న్యూఢిల్లీ నవంబరు 9

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు న్యూయార్కునుంచి కరాచీ మీదుగా న్యూఢిల్లీకి విమానంలో స్వదేశానికి వచ్చారు.

ఘనాపర్యటనకు బ్రిటిష్‌రాణి ప్రయాణం

లండన్, నవంబర్ 9

బ్రిటిష్‌రాణి ఎలిజబెత్, ఆమె భర్త ఎడిన్‌బర్గ్‌యాక్ ఈ రోజు ఇక్కడినుంచి విమానంలో ఘనా పర్యటనకు బయల్దేరి వెళ్ళారు. లండన్ విమానాశ్రయంలో పొగమంచు దట్టంగా కప్పుకొని ఉన్న కారణంగా సమావేశం కొంచెం ఆలస్యంగా వెళ్ళవలసి రాణి ఘనా పర్యటన గురించి గత కొద్దిరోజులుగా వత్తిలో రకరకాల ఊహాగానాలు జరుగుతూ వచ్చాయి

నెలరోజులపాటు కొనసాగే ఈ పర్యటన సందర్భంగా రాణి దంపతులు బ్రిటిష్ రియా విక్టోరియా గాంచియాల మీద కూడా సందర్శిస్తారు.

ముక్కు, గొంతు, చెవి వ్యాధులకు ప్రత్యేక ఆసుపత్రి

స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు నవంబర్ 9

హైదరాబాదులోని పరోక్షవీక్షణ ఆసుపత్రి ప్రత్యేకంగా కంఠ కంటి వ్యాధుల ఆసుపత్రిగా మార్చాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లోనూ, సికిందరాబాదులోని గాంధి హాస్పిటల్‌లోనూ కంటి, చెవి గొంతు వ్యాధుల (ఇ. ఎన్. టి.) వేరుగా ఆసుపత్రులవలెకూడా ప్రవర్తం ఆదేశించింది. ప్రత్యేకంగా ఒక ఇ. ఎన్. టి. హాస్పిటల్‌ను జరుపడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

పరోక్షవీక్షణ ఆసుపత్రిలో కంటి వ్యాధులను గురించి చిన్న బోయినా తరగతులుకూడా నిర్వహిస్తారు. 200 పడకలను ఏర్పాటు చేస్తారు.

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోనూ, గాంధి ఆసుపత్రిలోనూ కంటి చెవి, గొంతు వ్యాధులను గురించిన బోయినా తరగతులను కూడా నిర్వహిస్తారు. ప్రత్యేకంగా పెద్ద ఆసుపత్రులు రెండిటిలోనూ ఇ. ఎన్. టి. విభాగానికి 25 పడకల చొప్పున ఏర్పాటు చేస్తారు.

చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు వైద్యశాస్త్రంగా ఒక ఆసుపత్రిని నిర్వహించాలని కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది.

గాంధి వైద్య కళాశాలలో ఆస్థాని కి ప్రొఫెసర్‌గానూ పరోక్షవీక్షణ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గానూ నియమించే చర్యలు డాక్టర్ పి. కిషన్ దీని ఉస్మానియా మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గానూ పరోక్షవీక్షణ ఆసుపత్రి రెసిడెంట్ సూపరింటెండెంట్‌గానూ నియమించారు

డాక్టర్ ఎ. వి. నారాయణరావు ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఇ. ఎన్. టి. వ్యాధుల ప్రొఫెసర్‌గా నియమించారు. వారికి ఇ. ఎన్. టి ఆసుపత్రి స్థానపరంపరా సంబంధాలను బాగుగులను గురించి వివరించే నిమిత్తం డాక్టర్ ఎ.వి. నారాయణరావును స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

గాంధి వైద్య కళాశాలలో ఇ. ఎన్. టి. ప్రొఫెసర్‌గా డాక్టర్ వి ఎస్. కృష్ణమూర్తిని నియమించారు (ఏ ఎస్ ఎస్)

హైదరాబాదు నవంబరు 9

వచ్చే నెల 2 వ తేదీన వాల్య విద్యాలయాన్ని ప్రారంభించాలని ఆంధ్ర ప్రదేశ్ వాల్య సంఘం నిశ్చయించింది ఈ విద్యాలయంలో పనుల, దర్శకత్వం, రంగస్థల అలంకరణాది విషయాలలో శిక్షణ నిస్తారు.

అణ్వస్త్రాల విషయంలో అమెరికాదే పైచేయి

స్వేచ్ఛా ప్రపంచరక్షణకు మాత్రమే క్రొత్త పరీక్షలు సలుపగలమని కెన్నెడీ ఉద్ఘాటన

వాషింగ్టన్, నవంబరు 9

అణ్వస్త్రాలలో నేటికీ రష్యాకన్నా అమెరికాదే పైచేయిఅనీ, ఆ ఘనతను నిలబెట్టుకోవాలనే అమెరికావాంఛిస్తున్నదని అధ్యక్షుడు కెన్నెడీ అన్నారు.

రాజకీయకారణాలవలనే కాని, మానసిక కారణాలవలకాని అమెరికా వాతావరణంలో అణ్వస్త్రపరీక్షలను కొనసాగించనివి తనరక్షణకు స్వేచ్ఛాప్రపంచరక్షణకు అవసరమైతేనే అమెరికా ఆ పని చేస్తుందని అన్నారు

సోవియట్ విరోధం పరంపర పూర్తి కాగానే, అమెరికా ఆధిక్యం విషయమై సంపూర్ణంగా పరిశీలించవలసి ఉంటుందన్నారు.

ఇంతవరకు 170 మెగాటన్నులశక్తిగల అణుబాంబులను రష్యా బహిర్భాగంలో పరీక్షించిందన్నారు

అమెరికా ప్రయోగాలు కలిసి 125 మెగాటన్నుల బాంబులను ప్రయోగించాయన్నారు ఫ్రాన్సు సహారాలో కొనసాగిన మూడు పరీక్షలు కలిసి ఒక మెగాటన్నుకూడా కాలేదన్నారు.

నైతిక శక్తి విషయంలో రష్యాకన్నా అమెరికాదే ఆధిక్యం ఉందనీ, ఆ ఆధిక్యాన్ని నిలబెట్టుకోటానికి అవసరమైన అన్నదర్యాదా క్రియలు జరుగుతున్నాయని అన్నారు.

క్యూబాను ప్రస్తావించి క్యూబా ప్రజలతో తమకు పేచీలేదనీ, కమ్యూనిస్టు ఆధిపత్యం గల క్యూబా ప్రభుత్వంతో నే తమకు పేచీ ఉన్నదనీ అన్నారు.

ఇటీవల జపాను - అమెరికా అంతర్మంత్రిమండలి సమావేశాల్లో యీ ఉభయ దేశాలమధ్య సన్నిహిత సంబంధం ఏర్పడిందన్నారు. ఇలాంటి సమావేశం 1962 లో వాషింగ్టన్‌లో జరగగలదన్నారు.

ఒక క్రొత్త సంస్థ అధ్యక్షపదవిని నిర్వహించటానికి మోజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అంగీకరించాడని కూడా కెన్నెడీ తెలిపాడు.

విద్యుదాఘాతంవల్ల ఇద్దరి మరణం

చిలకలూరిపేటలో సంఘటన

గుంటూరు, నవంబరు 9

విద్యుదాఘాతంవల్ల గతశనివారంనాడు చిలకలూరుపేటలో ఇద్దరు విద్యుచ్ఛక్తి కార్మికులు మరణించారు.

మహమ్మద్ అన్వర్, షేక్ మసాన్ అనేవారు చిలకలూరిపేటలో ఒక పిడుగు పంజరంపై కెక్కి కొన్ని మరమ్మత్తులు చేస్తున్నారు వారు మరమ్మత్తు చేయబోయేముందు విద్యుచ్ఛక్తిని నిలుపుచేశారు. కాని ఆకస్మాత్తుగా సాయంకాలం 3 గంటలప్పుడు ఎవరో యీ విద్యుచ్ఛక్తిని పెలిగించారు. దాంతో స్తంభాలమీద పనిచేస్తున్న ఇద్దరూ స్తంభాలమీదనే మరణించారు.

అద్దంకి అనే మరొకతను హఠాత్తుగా స్తంభంమీదను చిదూకేసి ప్రాణాలు విడువుకొన్నాడు.

వీరు, తేళ్ళ అడికొండలు పీరిద్దరిని స్తంభాలమీదనుంచి దింపేశారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులలో ఫీజుల వసూళ్లు

కేంద్రానికి శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 9

ప్రభుత్వ వైద్యాలయాలలో చికిత్స పొందే నిరుపేదలను మినహాయించి, మిగతా వారి వద నుంచి వారి వారి ఆదాయాలనను సరించి రుసుం వసూలు చేయదగునని ప్రజారోగ్య వైద్య పథకాల పరిశీలన కమిటీ వారు భారత ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తోంది.

దేశంలోని ఆరోగ్య వైద్య పథకాలను పరిశీలించి, ఆయా రంగాలలో సాధించిన వ్యత్యాసాలను తేలికగా కనిపెట్టేందుకు రెండు సంవత్సరాల క్రితం డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ వారు వచ్చే నివేదికలో ఎక్కడ పెద్దాసుపత్రులను దృష్టిలో యుంచుకొని యీ కమిటీ వారు మరికొన్ని సూచనలు కూడా గావించారు.

ఐ ఏ యస్. సిబ్బంది వలెనే అఖిలభారత వైద్య సిబ్బంది దళం నెలకొల్పాలనీ, వైద్య విద్యా విధానంలో తేలవలసిన కొన్ని అవసర మార్పులనూ యీ కమిటీ వారు సూచించారు.

ఉన్నత పారామాణిక ఆరోగ్య స్థాయి నదుకోడానికనుగుణ్యంగా శ్రీ మొదలియార్ కమిటీ వారు త్రాగే నీటి సప్లయి, పారిశుద్ధ్యము, పుష్టికరమైన ఆహారం, అంటురోగాలు జబ్బు సమస్య, మందుల కంట్రోలు, పరిపాలనాత్మక సమస్యలపై తమ సూచనలిచ్చారు.

లోకమిటీ వారు లోగడ చేసిన శిఫార్సుల వల్ల కారణం ప్రజలందరికీ ఉచిత వైద్య సేవ లభించజేయటం ఇప్పట్లో సాధ్యంకాదనీ, వచ్చే రెండు, మూడు పదుకుల కాలంలో ప్రతి పెయ్యి వంది జనాభాకు ఒక్క అనుపత్రి బడిక నిష్ణతులో వైద్య సౌకర్యాలు పెంచగలితే చాలు నని శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ సూచించింది.

అనుపత్రులలో రోగులవద దుమం వసూలుచేయడమేగాక, దేశంలో "ఆరోగ్య నిధి" ఏర్పాటు అవసరాలను ప్రభుత్వం పరిశీలించాలని గూడా యీ కమిటీ వారు సూచించారు.

పంచాంగం
శుక్రవారం
10-11-1961

శ్రీ నైవ సంవత్సరం కార్తీక మాసం విదియ పగలు 2-18 వరకు, తదనంతరం పగలు 11-13 వరకు తర్వాత సాయంత్రం 4-48 మొదలు 6-17 వరకు (తరువాత ద్వితీయం 2-3లు)

వ్యాపారస్తులకు:- వెండి, బంగారాలు రకరకాలు పెరుగును వర్తకులు నూలు లేక మామిడి దినములు తేలి ఎనువు వరుసుకుంటుకుగా ఉండును. ధాన్యాలు అంతాలు పెరుగుదల.

రైతులకు:- నూతన పారంభములకు, దన సహాయము కొరకు 10 గంటల లోపల పూర్తి చేయుట మంచిది మధ్యాహ్నం పరిహరించుట లగుట రావచ్చు.

మంచి చెడ్డలు:- గవర్నమెంటుకు సంబంధించిన ఎన్నికలకు, రాజకీయాలకు మీటింగులకు, వ్యవసాయాలకు, విద్యా వ్యాపారాలకు, కాంట్రాక్టులకు ఆగ్రమెంట్లకు, ఉద్యోగ వ్యవహారాలకు, మంచిది కాగల్గులో విదేశ మార్పిడులున్నవి.

అదృష్ట సంఖ్యలు:- 6-8-1

ఆంధ్రభూమి

శుక్రవారం నవంబరు 10 1961

కులతత్వ నిర్మూలనకు కొత్త విధానం

కులతత్వాన్ని నిర్మూలించడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కొత్త బైరాగి పిట్కా మ కనిపెట్టాయి. ఈమధ్యనే న్యూఢిల్లీ నుండి కేంద్రం వెలువరించిన ఒక పత్రికాప్రకటనలో యిలా ఉంది: ఉద్యోగాల రికార్డులలో, ప్రభుత్వ సిబ్బంది సర్వీసు రికార్డులలో కాలేజీ అప్లికేషను ఫారాలలో, యికముందు వ్యక్తి యొక్క కులంగాని తెగగాని, ఏమోదు చేయబడదు.

కొత్త ఫారాలలో, రిజిస్టర్లలో, యికనుండి వ్యక్తి యొక్క జాతి పౌరస్వత్వం (నేషనాలిటీ) మతం, రెండిటి వర్గాన్తే ఉంటుంది కాని షెడ్యూల్డు కులాలు, తరగతులు. మాత్రం పేర్కొనబడతాయి రాజ్యాంగంలో వాగ్దానం చేయబడ్డ రక్షణల రీత్యా వాటిని నమోదు చేయడం అవసరం. 1961 జనాభా లెక్కల సేకరణలో కూడా కులాల వారీ లెక్కలు తీసుకోవడంగాని కులాలు నమోదు చేయడంగాని జరగలేదని కేంద్ర ప్రభుత్వ ప్రకటన మనకు జ్ఞప్తిచేసింది

అంతవరకూ బాగానేఉంది. కొత్త పద్ధతి ద్వారా కాలేజీలు, యూనివర్శిటీల, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలనుండి కులతత్వం అదృశ్యమైతే, అంతకన్న కావలసినదేమున్నది? కాని కులతత్వ నిర్మూలనకు యిలాంటి చిన్న చిన్న సంస్కరణలు ఎంతవరకూ తోడ్పడతాయనేదే సందేహం. రిజిస్టర్లలో, ఫారాలలో కుల ప్రసక్తి ఉండదు. కాని విద్యార్థి లేక ఉద్యోగి పేరు చివర రెడ్డి, చౌదరి, శాస్త్రి, రాజు-చెప్పకనే చెప్పేయిత్యాది అంత వివరణలుంటే? అలాంటి వారి కులం మనకు తెలియదు. (రిజిస్టర్లలో లేదు గనక) అని ఉత్రు పక్షులవలె యిసుకలో తలదూర్చేద్దామా?

దక్షిణ రాష్ట్రాలలో యింటి పేరు మొదట ఉంటుందిగాని తక్కిన దేశంలో-దేశాలకు. పాటిల్, సింగ్, కౌల్, ఛటర్జీ, ముఖర్జీ, దోస్, యిలా కులాన్ని తెలిపే యింటిపేరు, చివరన పూర్తిగా ఉంటుంది! "తెగ బలిసిన దేవదిత్తుడు పగలు భోజనము చేయడు." అన్నట్లు బోసుగారి ఛటర్జీగారి, నాథర్ గారి, రెడ్డిగారి, శర్మగారి కులం మనకు తెలియదు అని యిరకడుండు మనమంతా నమ్మడానికి బుద్ధిపుట్టించాలి.

గబరోని దుమ్మును జల్లుట ద్వారా కళ్ళందికి దుమ్మేసి, గడి నిర్విఘ్నంగా ఉంది అని నమ్మకంలో కొండవికి సంతృప్తి ఉంటే ఉండవచ్చు. కులతత్వ నిర్మూలనకు ఒక్కటే మార్గం ఉంది: కులాన్ని బట్టి ఎట్టి ప్రయోజనాన్నైనా సాధించడం అసాధ్యమని ప్రతివ్యక్తికీ అనుభవం ద్వారా తెలుసుకునేటట్లు చేయడం. నేటి రాజకీయ, సాంఘిక, ప్రభుత్వ రంగాలలో పాలకవర్గమే కులాలను విస్మరించి వ్యవహరించలేకుండా ఉన్నది. మార్పు ముందు పాలకవర్గ ప్రవర్తనలో, దృక్పథంలో రావాలి. తరువాత సమాజంలో మార్పు దానంతటదే వస్తుంది.

"స్త్రీలకు మాత్రమే"

వచ్చే ఎన్నికలలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించబడింది. ఒకరకంగా చూస్తే, అభ్యర్థుల పట్టికను ప్రథమంగా ప్రకటించిన కీర్తి కమ్యూనిస్టులకే చెందాలి. కాంగ్రెస్ పార్టీ పట్టిక అందరికన్నా ముందే వెలువడింది గాని-ఢిల్లీలో పడపోత జరిగాక పట్టిక స్వరూపం ఎలా మారిపోతుందో ఎవరూ చెప్పలేరు.

వంద అసెంబ్లీ సీటుకూ 14 లోక్‌సభ సీట్లకూ-కమ్యూనిస్టులు నిలబెడుతున్న అభ్యర్థులలో ఇద్దరే మహిళలు - అసెంబ్లీ కొకరూ. లోక్‌సభ కొకరూ-ఉన్నారు. శాతంలోకి మారుస్తే, అసెంబ్లీకి 1%, లోక్‌సభకి 7.14% అవుతారన్నమాట. అంకెల్లో లోక్‌సభ శాతం గంభీరంగా ఉన్నది గాని - అభ్యర్థిని మాత్రం అక్షరాలా ఒకరే.

ఆ మధ్య గాంధీభవనంలో సమావేశమై, అభ్యర్థుల నిర్ణయంలో తమకు న్యాయం చేకూరలేదని తీర్మానించిన కాంగ్రెస్‌పార్టీలోని మహిళలు, కమ్యూనిస్టు పార్టీవారు స్త్రీలకు చేసిన అన్యాయం గురించి, ఏమంటారో తెలియదు. పోస్టీ-స్త్రీల హక్కుల విషయంలో కమ్యూనిస్టులు "రియాక్షనరీలు" అందామా అంటే, కలలోగూడా అలా అనుకోవడం కమ్యూనిస్టు మూల సిద్ధాంతాలకే వ్యతిరేకం. మరి ఎందుకలా చెశారంటే - రాజకీయ రంగంలో యిలా స్త్రీ పురుషుల నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను ఎన్నిక చేయడం కమ్యూనిస్టులకు తెలుసు. వారు రియలిస్టులు. అందుకన్న కమ్యూనిస్టు పార్టీలోని మహిళలు తమ "అసమ్మతిని" తెలుపలేదు. ఇతర రాజకీయపార్టీల అభ్యర్థి పటికలకూడాఅలాగేఉండబోతాయి రాజకీయపార్టీల సంగతటుంచి. ఆంధ్రప్రదేశ్‌లో, ప్రకృతి కూడా స్త్రీలకు అన్యాయం చేసిందనే అనాల. 1961 జనాభా లెక్కల ప్రకారం స్త్రీ పురుషుల నిష్పత్తి 1000 : 967. సమాన నిష్పత్తి లేకుండా చేస్తున్న ప్రకృతిని, లేదా భగవంతుడిని, ఏమనడం?

వరంగల్లు లేఖ:

వైద్యకళాశాల వ్యవహారాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్లు, నవంబర్ 9

వరంగల్లు మెడికల్ కాలేజి ఎడ్యుకేషన్ సొసైటి కార్యవర్గ సమావేశము గత బుధవారం ఎడ్యుకేషన్ సొసైటి కమిటి అధ్యక్షులు శ్రీ మోహనస్వామి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో వివిధ విషయాలపై చర్చలు జరిపిన అనంతరం ముఖ్యమైన తీర్మానములు చేయబడినవి.

కాలేజి సక్రమంగా నడుపుటకు గాను కేంద్రప్రభుత్వము రు. 15 లక్షలను గ్రాంటు రూపంగా మంజూరు చేయాలని, రాష్ట్రప్రభుత్వం వరంగల్లు మెడికల్ కళాశాల వ్యవహారాలకు గాను రు. 30 లక్షలమంగా గ్రాంటు రూపంగా ఇవ్వాలని తీర్మానించారు.

అయినా మెడికల్ కాలేజి అధ్యాపకులకు గృహముల నిర్మాణమునకు, మరియు గర్లస్ హాస్టల్ నిర్మాణమునకు గాను వరుసగా రు. 8 లక్షలు, రు. 3 లక్షలు మంజూరు చేశారు.

అదిలోగాయం, మార్చురీ మొదలగువాటి గృహాల నిర్మాణమునకు సుమారు నాలుగు లక్షల రూపాయలను మంజూరుచేస్తూ కూడా ఈ సమావేశం తీర్మానించింది.

ఈ చలికాలం వెలవులలో కళాశాలను పడేల్లి సింగరి వారి భవనముల నుండి కొత్తగా నిర్మించిన షెడ్డులోకి మార్చారు ఈ తాత్కాలిక షెడ్డులో విద్యుచ్ఛక్తి, నీరు మరియు రోడ్డు సౌకర్యాలు ఏ మాత్రం లేవు. మా విలేకరి మెడికల్ కాలేజి ఎడ్యుకేషన్ సొసైటి కార్యదర్శి మరియు కాలేజి ప్రిన్సిపాల్ డా॥ టి. లక్ష్మీనారాయణ గారితో జరిపిన ఇంటర్వ్యూలో వారు విద్యుచ్ఛక్తి నీరు రహదారిసౌకర్యాలు తొందరలో రాగలవని అభిప్రాయ పడినారు. ఇందుకై తాము తగిన చర్యలు గైకొంటున్నామని కూడా తెల్పినారు

పూర్వ చరిత్ర

వరంగల్లు మెడికల్ కాలేజీ నిర్మాణం జరిగి మూడు సంవత్సరముల కాలమైంది. ఈ కాలేజి నిర్మాణమునకు తెలంగాణావ్రజలు దరిదాపు 12 లక్షల రూపాయల విరాళములు నిచ్చినారు. సింగరి కుటుంబము వారు లక్షల రూపాయల విలువచేసే భవనములను కాలేజి స్థాపనకోసం ఇచ్చారు. దీని పాలనాధికారమును కృషి చేసిన సరిత శ్రీయుతులు డా॥ టి. యస్. మూర్తి గారు డా॥ అబుల్ కలాంఖ్దీన్, జిల్లా కలెక్టరు షట్టీరు, అదిలాబాద్ ముఖ్యులు. అప్పటి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజారావు కూడా చాలా కృషి చేసినారనే చెప్పవచ్చు. అయితే గత సంవత్సరంన్నర కాలం నుండి కాలేజి కార్యక్రమాలలో చాలా మందకొడితనం, పాక్షిక దృష్టి వ్యక్తమై పోయినది. తత్కారణంగా పాలక వర్గంలో, అధ్యాపకులలో, విద్యార్థులలో అనైక్యత, విరుద్ధాభిప్రాయం మొలకగునవి వ్యక్తమైపోయినవి.

విద్యార్థుల్లో రెండువర్గాలు

ఉదాహరణకు గత నెల మొదటి వారంలో మెడికల్ కాలేజి విద్యార్థులలో రెండు వర్గాలు ఏర్పడిన కారణంగా విద్యార్థి సంఘం ఎన్నికలు రద్దు చేయబడినవని ప్రిన్సిపాల్ తెల్పినారు. ఈ ఇరువర్గాలవారు కార్యక్రమాలను వ్యతిరేకంగా వ్యవహరించే వరకు వచ్చిన గొడవలుగా విద్యార్థి సంఘమును రద్దుగావించటం కూడా జరిగిందట

ఉపాధ్యాయుల బృందంలో కూడా రెండు వర్గాలు ఉన్నట్లు, ఈ కారణంగా బోధన సరిగా నడవటం లేదని అంటున్నారు.

ఒక విద్యార్థిని మూడుసార్లు పి.యు.సి. పరీక్షలోని ఒక పత్రమును తప్పినా తిరిగి అదేమను మొదటి సంవత్సరం మెడిసిన్ క్లాసులో చేర్చుకొనటకు యూనివర్శిటీ రూల్సును కూడా మార్చటం జరిగిందట ఆ రూల్సు న్యాయ సమ్మతం కాదని ప్రిన్సిపాలు గారు తెల్పినా ప్రయోజనం లేకపోయింది

హాస్టళ్ళ సౌకర్యం లేనందువలన మీంగళివారి భవనము (రెండంతస్తు) అద్దెకు తీసుకొని తిరిగి దానికి 8 వేల రూపాయల మరమ్మతుతో ఒక సంవత్సరం కిరాయితో సహా వారికి ఇవ్వబడింది. దీనివలన కాలేజీకి 8 వేల రూపాయల నష్టం జరిగింది. ఇటులనే చిరిదావు పదిహేను లక్షల వ్యయంతో వర్కిక భవనము నిర్మాణం అవుతుండగా తాత్కాలికంగా రు. 4 లక్షల తాత్కాలిక భవనాలు నిర్మించటం వల్ల కూడా కొంత నష్టమని అనుభవజ్ఞులంటూ యున్నారు. ఈ విషయంలో కాలేజీ కమిటి కార్యదర్శి మా విలేకరితో మాట్లాడుతూ ఈ తాత్కాలిక భవనాలను ముందు ముందు విద్యార్థుల వసతి గృహాలుగా మార్చబడగలవని అన్నారు. అంతవరకు కాలేజి బోధన వీట్లలో జరిగగలదన్నారు కూడా.

మొత్తంమీద కాలేజీ కార్యకలాపాల విషయమై వరంగల్లు ప్రజలలో అసంతృప్తి యున్నదని భావించబడుతుంది. కాబట్టి ప్రభుత్వం-మరియు పాలకవర్గం ఈ అసంతృప్తి పోయేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాంఛిస్తున్నారు.

విద్యాలయాలలో నయాపైసా నిధి

హైదరాబాదు నవంబరు 9

భారత శాస్త్ర వంశేమశాస్త్ర ప్రారంభించిన "నయాపైసా నిధి" పథకాన్ని ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్రంలోని విద్యా సంస్థలన్నింటికీ పంపింది విద్యాశాఖాధికారి అదేశించారు.

ఈ పథకం మేరకు ప్రతి సంవత్సరం నవంబరు 21 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రతి విద్యా సంస్థలోనూ హుండీని వుంచుతారు. ప్రతి విద్యార్థి రోజుకో నయాపైసా చొప్పున 9 రోజులు ఆ హుండీలో వేయవలసి వుంటుంది. ఐతే దీనిలో విచ్ఛిన్నం మాత్రం ఉండరాదు. ప్రోగు అయిన మొత్తాన్ని విద్యా సంస్థల అధికారులు భారత శాస్త్ర వంశేమ వనానికి పంపాలట

తంతితపాలాశాఖ సిబ్బంది సంఘకార్యదర్శి ఢిల్లీ పయనం

విజయవాడ, నవంబరు 9

ప్రస్తుతం బక్రీగోహాంపేట పోస్టాఫీసులో పోస్టుమాస్టరుగా పనిచేస్తున్న తంతితపాలా సిబ్బంది సమాఖ్య కార్యదర్శి, శ్రీ పి.యస్. ఆర్. ఆంజనేయులు యీ నెల 11 న ఢిల్లీకి వెళ్ళుతున్నట్లు తెలుస్తున్నది.

సంఘ పనుల విషయానికి వారు తమ వొత్తాకాలాన్ని వినియోగిస్తారు. ఇటీవల నమ్మెఅనంతరం కేంద్రప్రభుత్వం ఈ సంఘాన్ని గుర్తించింది. ఈ సంఘంకోసం పనిచేసేందుకు కార్యదర్శికి అనుమతి ఇచ్చారు.

గతనమ్మెలో పాల్గొన్న ముగ్గురిని పనిలోకి తీసుకున్నట్లు సర్కిల్‌లోని మిగిలిన ఇద్దరి విషయంకూడా పాజిటివ్‌గా పరిశీలిస్తామని పోస్టుమాస్టర్ జనరల్ చెప్పినట్లు శ్రీ ఆంజనేయులు అన్నారు

తొమ్మిదిమంది సర్కిల్ యూనియన్ కార్యదర్శులను హైదరాబాదు బదిలీ చేయవలసినదిగా కార్యదర్శి కోరిన కోర్కెను పోస్టుమాస్టర్ జనరల్ పరిశీలిస్తామన్నారు

సర్పావరం సమితి అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు

సర్పావరం, నవంబరు 9

సర్పావరం సమితి అధ్యక్షులుగా శ్రీ అల్లూరి తిరుపతిరాజు, ఉపాధ్యక్షులు శ్రీ వెచ్చి చినవెంకటస్వామి నాయుడు (బాబూరావు) లు ఏకగ్రీవంగా ఎన్నికయారు

ఏకగ్రీవ ఎన్నికలు వీరిని అభినందిస్తూ కానున సర్పంచు శ్రీ అడివల్లి సత్యనారాయణ మూర్తి, బొళ్ళ వెంకటనుబ్బారావు చేగొండి హరిబాబు భూపతిరాజు గోపిరాజు దాట్ల బలరామరాజు, కిలగ శింధు ప్రసాద్ లు వర్షించారు.

శ్రీ ఉద్దరాజు రామభద్రరాజు అల్పాహార విందు చేశారు.

నూతిలో శవం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, నవంబర్ 9

అప్పారావుపేట గ్రామవాసి అయిన మాలపల్లెలో బాలేటు పనులు చేసుకుంటామని వెళ్ళిన పూరెళ్ళ పుల్లయ్య తిరిగి రాలేదనిపోయ దరులు వాకబుచేశారు అనేకచోట్ల వెతకాగా, చివరకు మూలపలెలోని ఒక బావిలో పుల్లయ్య శవం కనిపించింది. పోలీసులకు సమాచారం చేశారు. ఈ సందర్భంలో పి. కృష్ణయ్య, యు. సుందరరావు, యన్. గోపయ్య అనువారిలను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు అడినోవర్‌తో సంభాషణలు
త్వరలోనే సంభవమని కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 9

పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డాక్టర్ కోన్రాడ్ అడినోవర్‌తో త్వరలోనే కలుసుకో గలనని, ఆయనతో జర్మనీ, యూరప్ భవిష్యత్తులకు సంబంధించిన ప్రధాన సమస్యలను చర్చించ గలనని ఆశాభావాన్ని అధ్యక్షుడు కెన్నెడీ వ్యక్తం చేశారు.

పశ్చిమ రాజ్యాల అధినాయకుల శిఖరాగ్ర సమావేశాన్ని గురించిన ఆలోచన లేవీ ఇప్పట్లో లేవన్నారు.

బెర్లిన్ సమస్య శాంతి ఆందోళన తలెత్తిస్తున్నట్లు అమెరికా ఏమాత్రం భావిస్తున్నదనీ, డాక్టర్ అడినోవర్ భావాలను తెలిసికోవాలని తాను వాంఛిస్తున్నానని, ఉభయ దేశాల విధానాలను సమన్వయం చేయాలనీ తాను భావిస్తున్నాను అన్నారు.

పశ్చిమ జర్మనీ సమస్యలు, పశ్చిమ జర్మనీ సమస్యలు, అణ్వస్త్రాలతో పశ్చిమ జర్మనీ ఇనుపతెరకు సమీపం అంశాలపై డాక్టర్ అడినోవర్‌తో చర్చిస్తానన్నారు

ఆయుధాల సమస్యను ప్రస్తావించి, అణ్వస్త్రాయుధాలు కావాలని పశ్చిమ జర్మనీ ఎన్నడో కోరలేదని అడినోవర్ స్వయంగా అన్నట్లు కెన్నెడీ చెప్పారు.

పశ్చిమ జర్మనీని పైనికంగా తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు అనేక ఆరోపణలు చేస్తున్నారని. తన తరఫున తెలిసినంతవరకు పశ్చిమ జర్మనీకి ఆహారోద్రి నౌకాదళం లేదనీ ప్రైమరీ బలం అసలే లేదనీ నిజమైన నాటోకూటం మాత్రమే ఉన్నదనీ అన్నారు.

జనాభా తక్కువగల తూర్పు జర్మనీ పదారు డివిజనులతో అధికంగా ఉన్నాయన్నారు

ఆర్థిక సంవత్సరంలో వచ్చే ప్రణాళికకు 53 కోట్లు, కేటాయింపు

హైదరాబాదు, నవంబరు 9

వచ్చే ఆర్థిక సంవత్సరం (1962-63) ప్రణాళికలో వివిధ కార్యక్రమాలక్రింద రు. 53 కోట్లు వెచ్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది

ఈ కార్యక్రమాలక్రింద రు. 55 కోటు వెచ్చించాలని లోగడ ప్రభుత్వం ఆలోచించింది. కాని ఆమొత్తాన్ని రు. 53 కోట్లకు తగించినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ప్రణాళిక సంఘ సభ్యులూ, రాష్ట్ర ప్రభుత్వప్రతినిధులూ ఈనెల 15 నుండి 17 వరకూ న్యూఢిల్లీలో సమావేశమవుతారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రణాళికాశాఖ కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి పాయ్‌లు హాజరవుతారు.

ప్రణాళికా కార్యక్రమాలక్రింద ఈ సంవత్సరం రు. 48 కోట్లు వ్యయం కాగా వచ్చే సంవత్సరం అదనంగా మరో రు. 5 కోట్లు కాగలదు

ఆజంజాహిమిల్లు వ్యవహారాలు

వరంగల్లు, నవంబరు 9

వరంగల్లు ఆజంజాహి మిల్లు కార్మికులు దరిదాపు 2 వేలమంది కార్మిక యూనియన్ అధ్యక్షులగు శ్రీ అడవాల సత్యనారాయణ మరియు వారి కార్యవర్గంపై తమకు అపనమ్మకం యుందనీ అడవాల సత్యనారాయణ రావుగారుగాని లేక యూనియన్ కార్యవర్గంగాని మిల్లు యజమానితో చేసుకున్న ఒప్పందములకు తామే మాత్రం బద్ధులమకామని గత రెండు రోజుల క్రితం కార్మికులు ఒక మెమోరాండమును రాష్ట్ర లేబర్ కమిషనర్‌కు మరియు జిల్లా కార్మిక శాఖాధికారికి సమర్పించారు.

ఈ సందర్భంలో "ఆజంజాహి మిల్లు వర్కర్స్ క్రెడిట్ యూనియన్ పేరుతో స్థానిక ఆకారపు వారి దేవాలయములో శ్రీ యం. ఆర్. కృష్ణాగారి అధ్యక్షతన సమావేశమై ఒక కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు ఈ కమిటీలో శ్రీయుతులు జి. బోజాలు, రామకిషయ్య, యం. ఆర్. కిషన్. ఎ. లక్ష్మయ్య మొదలైన యెలయ్య. మరియు రాజవర్సు సభ్యులుగా ఉన్నారు.

ఆజంజాహిమిల్లు కార్మికసంఘం ఎన్నికలు జరిగి ఇంతవరకు రెండు సంవత్సరములకాలమైనా ఇంతవరకు తిరిగి ఎన్నికలు జరిపించకపోవటము పై గర్హించుకుని మరియు మేనేజుమెంటుకు అనుకూలంగా ఒప్పందములు చేసుకున్నందుకు విరమించుకుని వెంటనే యూనియన్ ఎన్నికలు జరిపించాలని కోరుతూ తీర్మానించారు.

జిల్లా లేబరు అధికారులకు గత నెల 29 వ తేదీన సమర్పించిన మెమోరాండం ప్రకారం వెంటనే అధ్యక్షుని ఎన్నికలు జరిపించాలని కోరుతూకూడా తీర్మానించారు.

కాంగ్రెస్ టికెట్లకోసం మహిళల ఆందోళన
శ్రీ సంజీవరెడ్డి వద్దకు రాయబారం వెళ్లే సంకల్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 9

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం తయారు చేసిన అభ్యర్థుల పట్టికలో చాలా తక్కువ మంది స్త్రీలు ఉన్నారనీ అఖిల భారత కాంగ్రెసు సంఘం సలహా ప్రకారం 15 శాతం స్థానాలు స్త్రీలకు కేటాయించాలనీ, కాంగ్రెసుకు చెందిన మహిళలు ఫలువురు నేడిచట సమావేశమై తీర్మానించారు.

నండీపయ్యగారి మంత్రివర్గంలో ఏకైక మహిళా మంత్రి శ్రీమతి మాసుమా బేగం కానున్న సభ్యురాలు శ్రీమతులు ఆ. తాయమ్మ, తాలూరికరి, సుమిత్రాబాయి, లక్ష్మీకాంతమ్మ, వాజీరమజాన్, తదితర ప్రముఖ మహిళా కార్యకర్తలు శ్రీమతి శాంతాబాయి ఇంటిలో సమావేశమై, వచ్చే వారం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి, విజయవాడ అలంపాడు జిల్లాలలో పర్యటనార్థం ఇక, దీనిపై వచ్చినవారు ఈ విషయమై ఒక విజ్ఞాపన సమర్పించాలని కూడా నిర్ణయించారు. కాంగ్రెస్ సేవాదళ్ సంస్థాపకులు శ్రీమతి ఇందిరా గాంధీకి కూడా విజ్ఞాపనలు పంపాలని తీర్మానించారు. ఎన్నికల ఎట్టికలో ఉన్న స్త్రీలకు కూడా అనుకూలమైన నియోజకవర్గాలు ఇవ్వాలనీ ఇదివరలోనే గిరిజన వర్గజనులనీ ఇదివరకు తమకు అవకాశం యివ్వాలనీ ఆ విధంగా చేయాలనీ కోరారని ఆమె అభిప్రాయపడుతున్నారు.

అయితే తాము పరిస్థితి భూస్వామ్య వ్యవస్థ వారి చేతుల్లోకి నాయకత్వం పోయి నందున ముస్లిం ప్రజలు వినాశనానికి గురియైనారని విమర్శించి మునిసం మేధావులను నడుపుకట్టుకొని రంగంలోకి దూకుతుండా, మళ్ళీ అలాటి విద్యా విహీనులైన వారి నాయకత్వాన నడిచే ఇత్తెహాద్ తిరిగి తలెత్తుతూ ఉంటే, చూస్తూ బొదాలీస్తూ వహించడం అమానవీయమని కూడా ఆమె విమర్శించారు.

కోసూరి రామాయమ్మ హత్యకేసు
ముద్దాయి నిర్దోషిఅని న్యాయమూర్తి తీర్పు

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, నవంబరు 9

కోసూరి రామాయమ్మ హత్యకేసు విచారణ సందర్భంగా దుగ్గిరాల గ్రామానికి ఇనుకపల్లి పోతరాజును నిర్దోషిగా నిర్ణయిస్తూ జిల్లా సెషన్సు జడ్జి శ్రీ యమ్ రామమూర్తి తీర్పు చెప్పారు.

పాలనిర్మాణ కథనం ఇది: ఏలూరు లోని రాజయ్య హోటలులో పని చేస్తున్న రామాయమ్మతో నాయర్‌కు అక్రమ సంబంధంవుంది. రామాయమ్మ కూతురు రామవ, ఆ నివాహిత. ఈ మెతో అదే హోటలులో పని చేస్తున్న ముద్దాయి పోతరాజుకు అక్రమసంబంధం వుంది. పెళ్ళికాకపోతే కూతురు రామవ వెళ్ళిపోయిందని దాంతో రామవ తల్లి అయిన రామాయమ్మతో పోతరాజుకు అక్రమ సంబంధం ఏర్పడింది. అప్పటినుంచి నాయర్‌కూ, పోతరాజుకూ అభిప్రాయ బేధాలు వచ్చాయి. ఇలా పోతరాజు రామాయమ్మ సమక్షంలో నాయర్‌ను పోతరాజు బాధపడేలా కొట్టాడు. ఆ అవమానం భరించలేక నాయర్ ఆత్మహత్య చేసుకోవాలని చూశాడు కానీ ప్రయత్నం విఫలమైన గడ్డిమందు రామాయమ్మ చూస్తుండగా తిన్నాడు తర్వాత కడుపునొప్పి అనుభవించాడు అప్పటినుంచి రామాయమ్మకు దూరంగా వుండి పోగాడు కాని రామాయమ్మ వస్తూవుండమని కోరడం వల్ల నాయర్ జూలై 11న ఆమె ఇంటికి వెళ్లాడు ఇద్దరు గదిలో యుండగా నాయర్ తలవుపు తటాడు. నాయర్‌ను తలవుతీసి రామాయమ్మ బయటకు దాటించింది. ఈ పాడికి కుంటాడని పోతరాజు అన్నాడు తర్వాత రామాయమ్మకూ పోతరాజుకూ పేచీ పొగింది. ఆ పేచీ మూలంగా పోతరాజు రామాయమ్మను గొంతుకోసి చంపాడు ఆ శవాన్ని నేలమీద ఎడేసి, గదికి తాళం పెటి, వెళ్లిపోయాడు.

కాని జడ్జి శ్రీ రామమూర్తి తమ విచారణలో కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. నిజంగా పోతరాజు రామాయమ్మకు హాని చేస్తాడని భావించవుంటే నాయర్ పోలీసులకు రిపోర్టు చేసి వుండేవాడన్నారు. 5 సంవత్సరాలు ఆమెతో తిరుగుతు సంబంధం వున్నవాడు ఆ విధంగా చేసి వుండే వాడు కాదన్నారు. నాయర్ చెప్పేది. నిజంకాక పోవచ్చు మైగా వైద్య పరీక్ష ప్రకారం 11వ తేదీ అర్ధరాత్రి ముందు ఆమెను చంపి వుండవచ్చు. నాయర్ చెప్పేది నమ్మదగిందిగాలేదు

కాకపోతే రామాయమ్మకు అనేకమంది తో ఆక్రమ సంబంధం వుంది కనుక ఆమెను ఆసక్తిగలవారు వ్యక్తులు ఎవరైనా ఆ రాత్రి ఆమెను హత్యచేసి వుండవచ్చు నన్నారు.

అందువల్ల సరియైన సాక్ష్యాధారం లేకుండా శిక్షించడానికి వీలులేదు, పైగా రామాయమ్మను చంపాలనే ఉద్దేశ్యంతో ముద్దాయి గాయపర్చేడని చెప్పడానికి కూడా ఆధారం కన్పించడం లేదు కనుక ముద్దాయి విడుదల చేస్తున్నానని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు

ముద్దాయి తరఫున అడ్వకేట్లు శ్రీయుతులు బి. వి కృష్ణారావు, యన్. వరహాలగాడు వాదించారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.

పాఠశాల ప్రారంభోత్సవము

ఆదోని నవంబరు 9

కోవిగి. సమితిలోని బెళగల్లుగ్రామంలో సమితిసహాయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాలను కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ గుప్తదాసు ప్రారంభోత్సవం చేశారు. సమితి సమితి అధ్యక్షుడు శ్రీ వి. టి. సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. కల్లుపు తమ వసంగములో ప్రజలు తమ సహకారమునలిగి ఇటువంటి ప్రజోపయోగకరమైనపనులు చేపట్టగలరని యిచ్చిన పిలుపు మేరకు గాను ప్రజలు యీసమయం లోపల సమాయత్తమవుతున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సమితి ప్రాథమిక విద్యాధికారి వారు మాట్లాడుతూ పాల్గొన్నారు.

సహకార సప్తాహ 'ఉత్సవము'

(ఆంధ్రభూమి విలేకరి)

మచిలీపట్నం నవంబరు 9

బందరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నన్నపనేని వేణుగోపాలరావు అధ్యక్షతన. "అఖిలభారత సహకార సప్తాహ వారోత్సవము" ఇటీవల కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వారి ఆధ్వర్యాన జరుపబడినది. బ్యాంకు అధ్యక్షులు శ్రీ పోలవరపు నాగేశ్వరరావుగారు అతిథులకు స్వాగతం చెప్పారు.

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ పి. సుబ్బారాయుడు సహకార ఎలా నెలకొల్పాలో వివరించారు.

శ్రీ విష్ణుకోట వెంకటస్వామి నాయుడు ప్రసంగిస్తూ సహకార చట్టములో కొన్ని సవరణలు అవసరమనీ ప్రభుత్వ కార్యాలయములలో విలంబన (రెడ్ టేపిజమును) తగ్గించాలనీ అన్నారు. శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్రలో సహకార ఉద్యమమునకు మూల పురుషులైన వేమవరపు రామదాసు పంతులు మొదలగువారి పేరొంకితిని గూర్చి ప్రసంగించారు. ప్రజాస్వామ్యములో "నీతి" అనేది ప్రధమ కాబినెట్ అయిందన్నారు.

శ్రీ కొడాలి ఆంజనేయులు ప్రసంగిస్తూ, సహకార ఉద్యమం ఎవి శమైందనీ, రాజకీయపార్టీలకు తావుండకూడదనీ అన్నారు. నిరా సౌసయిటీలు, కలుపు సౌసయిటీలు మారుచున్నాయనీ ఇదే సహకారవాదమనికి తిరవని కళంకమనీ అన్నారు. శ్రీ గుమ్మడి రాఘవకర్మ వ్యాసకు అభివృద్ధిని మాటించే వివరాలు చదివి, కొన్ని వ్యాసములు వినిపించారు.

అధ్యక్షులు శ్రీ గొప్పాలరావు బ్యాంకు మనగాపంలో ప్రథమ స్థానము పొందినదనీ. యింకా అభివృద్ధి పొందిగలంధులుకు తమ ఆకాంక్షను తెలియ చేశారు.

కార్యదర్శి శ్రీ కింగెట్టి శ్రీధరం వందన సమర్పణ చేశారు. సమావేశము సమయము ముందు అతిథులందరికీ తేనీటిందు ఏర్పాటుచేశారు.

నరసరావుపేటలో సహకార వారోత్సవం

నర్సరావుపేట, నవంబరు 9

సహకార వారోత్సవ సందర్భంలో యీ నెల 6 వ తేదీన సాయి కోఆపరేటివ్ యూనియన్ ఆఫీసు ఆవరణలో జరుగుతుంది.

పల్నాడు గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టరు శ్రీ నమ్మబత్తి వెంకటాచలం అధ్యక్షత వహించారు.

నర్సరావుపేట సర్కిల్ కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు

కర్నూలు, అనంతపురం జిల్లాల కరువు పరిస్థితి

ప్రజలకు పని కల్పించేందుకై రోడ్డు పనులను ప్రభుత్వమే చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీ సూచన

హైదరాబాదు, నవంబర్ 9

రాయలసీమలో, ముఖ్యంగా కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఏర్పడిన దుర్భర కాటక పరిస్థితిపట్ల ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్ తీవ్ర ఆందోళనను ప్రకటించింది.

రాయలసీమ కరువు పరిస్థితిపై ఆందోళన ప్రకటిస్తూ ఇటీవల గావించిన తీర్మానాన్ని నేడు పార్టీ కార్యాలయం పత్రికలకు విడుదల చేసింది.

రాయలసీమ కరువు ప్రాంతాలలో నుంచి ఐదోవంతు మంది ప్రజలు యితర ప్రాంతాలకు వలస వెళ్ళారు. ప్రజలకు పనికల్పించేందుకుగాను రోడ్లు నిర్మాణ కార్యక్రమాలవంటివి ప్రభుత్వమే చేపట్ట నిర్వహించాలని- పిల్లలకు వృద్ధులకు ఉచిత భోజనశాలలు ప్రారంభించాలనీ కోరారు.

కమ్యూనిస్టుపార్టీ స్వతంత్రపార్టీల ఎన్నికలపొత్తు

అపవిత్రమైన సంబంధం అని శ్రీ కాళేశ్వరరావు వ్యాఖ్య

(స్వకీయ విలేకరి)

భద్రాచలం, నవంబరు 9

ఆంధ్రప్రదేశ్ విధాన సభాపతి శ్రీ కాళేశ్వరరావుగారు శుక్రవారం ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుపార్టీల మధ్య ఎన్నికలపొత్తును ఒక అపవిత్రమైన సంబంధంగా రూపొందించేరు. రెండుపార్టీలు దృష్టిలో సంపూర్ణ వ్యతిరేకభావాలను కలిగి వ్యవహరిస్తున్నప్పటికీ వీరిమధ్య ఎన్నికలపొత్తు కుదరడం ఒక శోచనీయమైన విషయం అన్నారు.

కమ్యూనిస్టుపార్టీని యింకా ఏ రూపేణా పైకి గుర్తిస్తారా అని అడుగగా, వచ్చే ఎన్నికలలో మీ మీద పోటీచేయకుండా నిరభ్యంతరంగా తప్పకే వారిని గుర్తిస్తానన్నారు

మూర్తీభవించిన వ్యక్తి స్వాతంత్ర్య పిపాసి ప్రధాని నెహ్రూ

కమ్యూనిస్టు అనే అభిప్రాయం అమెరికాలో ఎవ్వరికీ లేదని కెన్నెడీ ప్రకటన

వాషింగ్‌టన్, నవంబర్ 9

భారత ప్రధాని నెహ్రూకు మించిన వ్యక్తి స్వాతంత్ర్య పిపాసి యీ ప్రపంచంలోనే లేరని, తెలిసిగాని, తెలియకగానీ యెన్నడు గూడా భారత ప్రధాని కమ్యూనిజం వ్యాప్తికి పనిచేస్తారని తా నెన్నడూ అనుకోలేదనీ, తనేగాక అమెరికాలో గూడా యెవ్వరికీ అలాంటి దురభిప్రాయం లేదనీ అధ్యక్షుడు కెన్నెడీ నే డిక్కడ ఉద్ఘాటించారు.

భారతప్రజలు తమ దేశపర్య వత్తాకి స్వాతంత్ర్యానికి నిలబడి వ్యక్తిస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కలవరుస్తారు. అది భారత ప్రజల ప్రత్యేకగుణ, సాంస్కృతిక మత సంప్రదాయంగూడా అని కెన్నెడీ అభిప్రాయపడ్డారు. పత్రికా విలేకరులగోష్ఠిలో ప్రసంగిస్తూ "అనేక విషయాలపై ప్రధాని నెహ్రూతో అభిప్రాయభేదాలున్నాయి; వాటిపై మామధ్య అంగీకారంలేదు అతే ఒకరినొకరు సరిగా అర్థంచేసుకుంటున్నాం గాబట్టి పరస్పరం నిందించుకోవటం జరుగదు అని కెన్నెడీ అన్నారు.

ఆల్బర్ట్ విల్‌కు కాంగోదళాలు

ఎలిజబెత్ విల్, నవంబరు 9

కేంద్ర కాంగోకు చెందిన 15 వందల మంది సైనికులు ఇక్కడికి పంపబడ్డారు. కటాంగాలోఉన్న ఆల్బర్ట్ విల్‌కు పాగిపోకుండుటకు కటాంగాలోకి ప్రవేశించాయా లేదా అనే విషయంపై తానేమీ చెప్పలేనన్నాడు.

సమితికిచెందిన భారతీయదళం విల్లు నే ఆల్బర్ట్ విల్‌లోకి ప్రవేశించిందనీ, పోంటే అనుకూల ప్రభుత్వంకల కాంగోలో పైవాడి జేయటానికి వాడు తగిపోతున్నాడనీ జనరల్ మోకా అన్నాడు.

అఖిలభారత పోలీస్ క్రీడోత్సవాలలో ఆంధ్రజట్టు విజయాలు

హైదరాబాద్, నవంబరు 9

బెంగుళూరులో జరిగిన అఖిలభారత పోలీసు క్రీడోత్సవాలలో ఆంధ్ర పోలీసు జట్టు అనేక బహుమతులను గెల్చుకొని మొన్ననే తిరిగి వచ్చారు. క్రైంబ్రాంచి (సి. ఐ. డి)వై. యస్ వి. రామచంద్రన్ ఈ క్రీడోత్సవాలలో ఆంధ్రపోలీసు క్రీడాకారులకు నాయకత్వం వహించారు. పటిన్ స్పెక్టర్ నరసింహరాజు రివాల్వర్ షూటింగ్‌లో తృతీయ బహుమతి పైర్లెన్ కాంపిటీషన్‌లో రెండవ బహుమతిని పొందారు. పైర్లెన్ ఇండివిడ్యుయల్ కాంపిటీషన్‌లో సోమయాజులుకు ద్వితీయబహుమతులు. మెడికో ఓరల్ టెస్ట్‌లో పటిన్ స్పెక్టర్ యశ్వంత్ రావునాయుడు తృతీయ బహుమతి. పోరెన్సిక్ సైన్సు లిఖిత పరీక్షలో భాస్కరుద్దీన్‌కు తృతీయ బహుమతి పోలీస్ పోర్ట్రెయిట్స్‌లో ప్రథమబహుమతి మహమ్మద్ జమాలుద్దీన్. రెహాదం బహుమతి అబుల్ వాహాబ్‌కు వచ్చాయి ఇంగ్లాండ్ నెంటిపిక్ ఎయిర్ కాంపిటీషన్‌లో చాంపియన్‌షిప్ బహుమతి గెలుచుకొని మంగళవారంనాడు యీ నగరానికి వచ్చింది.

కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ బృందం బొంబాయి రాక

బొంబాయి, నవంబరు 9

న్యూఢిల్లీలో జరిగిన సమావేశానికి హాజరై కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ అధ్యక్షుడు గొవిన్ ఆపర్ నాయకత్వాన ప్రతినిధివర్గం మన్మాడ్ మంచి వేట ఉదయం ప్రత్యేక రైలులో ఇక్కడకు వచ్చాయి.

ఈ బృందంలో శ్రీమతి ఇరేనే ఆస్టర్, యూనియన్ ఉపాధ్యక్షుడు లార్ బర్న్‌హోమ్, శ్రీమతి బర్న్‌హోమ్ ప్రధాన కార్యదర్శి బ్రిగడేర్ ఎఫ్. ఎల్. క్రాన్‌లు సభ్యులుగా ఉన్నారు.

బ్రిటిష్ కొలంబియా వ్యాయం జరిగే ఈ సంవత్సర సమావేశం న్యూఢిల్లీలో జరిగింది

స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం

విజయవాడ, నవంబరు 9

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. ఎన్నికలలో అభ్యర్థుల విషయంలో అనంతరం తర్జనలు జరిగాయి.

జిల్లాలోని పరిస్థితులను పరిశీలించవలసి ఉంది. నేడు తిరిగి వారు సమావేశం కావున్నట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి ఆదార్య తంగా, శ్రీయుతులు వి. రామచెంద్రారెడ్డి, జె. చంద్రమౌళి, టి. కిష్టమ్మ, పి. కోటేశ్వరరావు, యస్. శంకరరెడ్డి, పి. రాజగోపాలనాయుడు మున్నగు వారు హాజరైనారు.

సైనిక విమాన ప్రమాదంలో 81 మంది దుర్మరణం

రిచ్‌మండ్, నవంబర్ 9

పెన్సిల్వేనియాలోని జెర్సీ నుంచి 78 మంది సైనిక రిక్రూట్‌లను తీసుకొని దక్షిణ కరోలినా లోని పోర్టు జాన్సన్‌కు ప్రయాణిస్తున్న ప్రత్యేక సైనిక విమానం ఇక్కడ నేలకూలి నిప్పు అంటుకొని దగ్ధమైంది. ఈ విమానంలో ప్రయాణిస్తున్న ఈసైనిక రిక్రూట్లు, విమాన చోదక బృందంలోని ముగ్గురు మొత్తం 81 మంది దుర్మరణము పాలయ్యారు. విమానం కెప్టెను యిఫ్లట్ ఇంజనీరు మాత్రం బ్రతికి బయటపడ్డారు.

జైలులో అల్జీరియా ముస్లిముల నిరశనదీక్ష

పారిస్, నవంబరు 9

ఫ్రాన్సులో జైలులోనున్న అల్జీరియా విప్లవకారులైన 15 వేలమంది ముస్లింలలోనూ 9 వేలమంది నిరశనదీక్ష ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

నిద్రిపేట, నవంబరు 9

అంకిరెడ్డివల్లి కమ్యూనిస్టు సర్ పంచ్ మరో 25 మంది సభ్యులు కమ్యూనిస్టు పార్టీనుండి రాజీనామా చేసికాంగ్రెస్‌లో చేరారు

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

గురువారం 9-11-1961

100 కిలోగ్రాముల తూకంలో

వన్నెబియ్యం	72-00	83-50
ముతక బిం	47-65	52-25
అక్కుల్ను	67-25	63 50
19 నెం. బిం	53-35	56-05
గొప్పె	46-15	48-05
24 నెం. బిం	68-15	70-00
యస్. కె. కె. బిం	67-50	68-15
కుసుమ బిం	61-10	62-15
డి. బి.	66-05	67-15
కె. 12	62-10	63-15
తెల్ల తొన్నలు	37-05	40-15
దప్పీ ..	33-10	36-05
పచ్చ ..	24-50	29-55
పసుపు	123-00	131-00
కందులు	44-50	47-15
ఎర్ర కందులు	38-15	39-31
పెసలు	39-06	41-15
మినుములు	55-05	56-31
లంకలు	—	—
నెవగలు	43-11	47-05
ఉలవలు	29-10	05-00
వెల్లం	25-25	40-05
మిర్చి	110-05	181-21
చింతపండు	72-15	115-31
ఉల్లిగడ్డ	23-05	29-31
గోధుమ	58-05	64-21
ఎర్ర గోధుమ	51-05	52-15
మక్క గోధుమ	51-15	57-05
కుసుమలు	42-05	45-11
నువ్వులు	93 11	98-11
ఇలాచిపలుకు కొ॥	69-00	70-81
.. పాతది		
.. పెద్దది	—	—
ఆముదాలు	60-11	61-11
ఎత్తి గింజలు	30-25	35-81
మామిడి 10 కి॥ గ్రా॥	17-51	17-61
పెద్ద కందిపప్పు	67-11	69-05
చిన్న కందిపప్పు	58-05	60-21
మినప పప్పు	75-00	76-00
పెసర పప్పు	67-15	68-21
పెసగ పప్పు	55-05	57 15
తరి శెనగ పప్పు	55 25	56-31
లంక పప్పు కొ॥	39-05	41-05
ధనియాలు కొ॥	65-11	71-31

దెబ్బిడి భూమయ్య నారాయణ

వెండి బంగారం నగల వర్తకులు

సిద్ధంబర్ బజార్

ఫోన్ 5280

శేరువు బంగారం 10 గ్రాములకు	124-00
కిసాన్ మార్కు బిళ్ళ 10 గ్రా	124-25
వెండి 1 కి॥ లో	206-00
.. 10 గ్రా॥ కు	2-06
పవరను	85-60

శనివారం 11-11-61 ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కి॥ పై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శకలం 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బృందగానం 8-45 ప్రసార సమాప్తి

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 లలిత సంగీత: బి. చెల్లయ్య 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ ఎ వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 3-45 బాలానందం 5-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కన్నడ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రసంగము (ఉర్దూ) 7-30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే) 7-40 ప్రసంగం (హిందీ 7-50 విరామ సంగీతం 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-45 హైదరాబాద్ బి వలె 8-50 హైదరాబాదు బి వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 రేడియో సంగీత సమ్మేళనము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49 02 మీ (6120 కిలో పై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

ప్రసారము 1 (తరువాయి)

8-00 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలో పై)

మ॥ 10-40 హైదరాబాదు ఎ వలె 12.10 ఎ. ఆర్ వెంకటరామన్ 12 30 హైదరాబాదు ఎ వలె 2-00 ఎ ఆర్. వెంకటరామన్ 2-30 హైదరాబాదు ఎ వలె 5-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో పై)

సా॥ 6-00* హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్తుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో సంగీత సమ్మేళనము 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 పెళ్ళాం దెయ్యం నాటిక 9-30 హైదరాబాదు ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357-1 మీ (8-40 కిలో పై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని. 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శకలం 7-30 చీరాల వెంకటేశ్వర్లు 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 10-35 స్పెషల్ ట్యూన్ 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదునుండి రిలే) 12-10 మంజరి 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1-00 "వనిత లో శ్రీలత 1-30 చీరాల వెంకటేశ్వర్లు 1-50 తెలుగులో వార్తలు 2-00 బొమ్మరిల్లుపిలల కార్యక్రమము 3-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్తుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 టాగూర్ రచనలో సగుణ నిర్గుణముల భావన 7-40 రేడియో సంగీత సమ్మేళనము (మద్రాసునుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 నాటిక (హైదరాబాదునుండి రిలే) 9-30 రేడియో సంగీత సమ్మేళనము (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రిపబ్లికన్ పార్టీ వార్షిక సమావేశం

హైదరాబాదు నవంబరు 9

అఖిలభారత రిపబ్లికన్ పార్టీ తృతీయ వార్షిక సమావేశం ఈ నెల 24, 25, 26 తేదీలలో అలిఘర్‌లో జరుగుతుంది

గత మాసంలో జరుగవలసిన యీ సమావేశం అలిఘర్ అల్లరులవల్ల ఆగిపోయింది

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. శివరాజ్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

సెన్సస్ ఆఫీసులో దొంగతనం

రు. 1400 అపహరణ

విజయవాడ నవంబరు 9

పశ్చిమ నారాయణపురంలోని సెన్సస్ ఆఫీసులో ఆదివారం నాటి రాత్రి దొంగలు పడి సుమారు 14వేల అపహరించారు

సిద్ధార్థ జీతాలు చెల్లించిన పిమ్మట పై మొత్తం ఐరన్ అల్మారాలో ఉంచివెళ్లారు ఆ రాత్రి 9-10 గంటలమధ్య కాలాలు విగిలగొట్టి పెట్టెలాన్ని అపహరించినట్లు తెలుస్తున్నది



శిశువులకు అమూల్ పాల ఆహారమును

డాక్టర్లు ఆమోదించారు

ASP/ABF-17



అల్విన్ స్టీల్ ఫైలింగ్ రేక్కును నలుమూలలా ఎత్తుగా అమర్చుకోండి. ఓ వద్దలిని సదుపాయంగా ఫైలింగు చేసుకొని మీ ఆఫీసులో నలుమూలలా మీదవరకూ గల స్థలాన్ని వృధాగాకుండా వాడుకోండి! చిన్న అరంతోను, అరలులేకుండా కూడా లభించును. కోరినట్లు అరలను చిన్న పెద్ద చేసుకోవచ్చును. మీకు నచ్చినట్లు ఆఫీసులో చక్కగా అమర్చుకోవచ్చు. ఇబ్బంది, గడబిడ లేకుండా ఫైళ్లు తీసుకోవచ్చు. పని చురుకుగా అవుతుంది. చూడ సొంపుగా వుండి చాలా రోజులు మన్నును. ఏమైనా నిల్వచేసుకోడానికి, ఫైలింగుకు బాగా పనికివస్తాయి.

మంచి నమూనా, సాటిలేని మన్నిక

అల్విన్

హైదరాబాద్ అల్విన్ మెటల్ వర్క్స్ లిమిటెడ్.
సనత్‌నగర్, హైదరాబాద్-18.

ASP/HAM-1961

షోరూము: బిఎ రాజ్ మేన్‌షన్స్
మౌంట్ రోడ్, మద్రాసు

డీలర్లు

• రెఫ్రిజిరేటర్స్ అండ్ హోమ్ అప్లయన్సెస్ (మెయిన్ రోడ్) ఏజన్సీస్ 5 రెసిడెన్సీ రోడ్, బెంగుళూరు •రెఫ్రిజిరేటర్స్ అండ్ హోమ్ అప్లయన్సెస్ (మైసూర్) ఏజన్సీస్ 1124 క్రాస్ రోడు, మైసూరు. •అమర్ ఏజన్సీస్, మెయిన్ రోడ్ హిందూపూర్ •కె బి బ్రదర్స్ కర్నూలు •శీతారాం ఫ్రిడ్జర్స్ 280/810 మెయిన్ రోడ్ నెల్లూరు • నరేంద్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్, కారిస్ట్రీట్ గుంటూరు •సాపులర్ ఎక్విప్‌మెంట్ కంపెనీ 7/330 అనంతరోడ్ కోయంబత్తూరు •షెన్ బ్రదర్స్ మోటార్స్, 38 టి. పి. కె. రోడ్ మదురై • ఎ ఆర్. ఎ షేక్ దస్తగీర్ నాడార్, పి. వి. పి. వాల్ సుబ్రమనియనాడార్ అండ్ కో 3/14 మాక్‌డొనాల్డ్ రోడ్ కాంచీపురం •తూర్ యూటిలిటీ ఏజన్సీస్ హైరోడ్ చిత్తూరు •టూవెలూర్ రేడియో ఏజన్సీస్ మెయిన్ రోడ్ టిపేంద్రపు •అపోలో ఇంటర్ నేషనల్ ఇండో-వియత్నామ్ లిమిటెడ్, 26 బిడిరోడ్ పుదుచ్చేరి • ఎ. వి. టాక్ అండ్ కో లిమిటెడ్ పోస్టుబాక్స్ నెం 1. కొట్టాయం •నేషనల్ మిస్టర్ మార్ 7/209 ఎ బయి రోడ్ కొడకోట్-1 •ఎ.వి. డార్డ్ అండ్ కో (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్, వాల్తతి రోడ్, కొచ్చిన్ •జనరల్ ఏజన్సీస్, గాంధీబజార్, పాలఘాట్.

బర్కలి

మంచి రుచి
ధారాళమైన పొగ

10-30 న.పై. 50-ర. 1.50 న.పై. మరియు 20 సిగరెట్ల ప్రత్యేకపైన పొట్లాలు 60 న.పై.

నేపాల్‌లో భారతీయ కళాకేంద్ర బృందానికి ప్రశంసలు

కాట్మాండు, నవంబరు 9

భారతరాయబార కార్యాలయం వారి ఆధ్వర్యంలో గతరాత్రి ఇక్కడ జరిగిన భారతీయ కళాకేంద్రవారి రామాయణ నృత్యరూపకానికి నేపాల్‌రాజు మహేంద్ర, రాణీగారు సపుత్రులు సంతులూ హాజరయ్యారు.

41 మంది సభ్యులుగల ఈ కళాకేంద్ర బృందం నేపాల్‌లో 5 ప్రదర్శన లిస్తారు. తరువాతంలో నేపాల్ ప్రభుత్వ ఆతిథ్యంగా పర్యటిస్తారు.

ప్రదర్శనానంతరం రాజు మహేంద్ర, రాణి, రంగస్థలం వద్దకు వెళ్ళి బృంద సభ్యులను అభినందించారు.

తుపాకుల్ల పై వర్తిలమ్మి ప్రత్యేక పూలను వ్రేయించారు.

హిందీ కళాశాలకు 13 వ తేదీన ప్రారంభోత్సవం.

హైదరాబాద్, నవంబర్ 9

సికింద్రాబాద్‌లో హిందీ కళాశాలను విద్యాశాఖ మంత్రి డాక్టర్ శ్రీ ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నీలమ్ సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

ఆశక్తులకు ఆశ్రయం కల్పించటానికి పథకం

నాలుగు పట్టణాలలో గృహాల నిర్మాణానికి ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9

నిరాధారులైన వృద్ధులకోసం కర్నూలు, విశాఖపట్టణం, సంగారెడ్డి, మహబూబ్‌నగరం జిల్లాలలో నాలుగు ఆశ్రయాలను నెలకొల్పటాన్ని ప్రభుత్వం మంజూరు చేసినటు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి మానుమాబేగం నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు

కర్నూలు పరంగిరి పట్టణాలలో రెండు విద్యార్థుల వసతి కేంద్రాల స్థానాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటు కూడా శ్రీమతి మానుమాబేగం పేర్కొన్నారు.

మహా జీవనధారకు లేని 70 సంవత్సరాలకు పైబడిన వృద్ధులకు వృద్ధాప్యపు భృతి పథకం క్రింద సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినది.

ఈ పథకాలన్నిటికి 5 లక్షల 44 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేర్కొన్నారు.

ప్రత్యేక తపాలాబిళ్ళ

నాగపూర్, నవంబర్ 9

1961 లో జరిగే భారతీయ పరిశ్రమల వస్తువుల ప్రదర్శనం సందర్భంగా నవంబర్ 14 వ తేదీ 15 నయాపైసల ప్రత్యేక తపాలా బిళ్ళను జారీ చేస్తారు-పి టి ఐ

పేతనాల చెల్లింపు చట్టంపై అపీళ్ళు

చేనేత సహకార సంఘం రిట్ దరఖాస్తులకు ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 9

వేతనాల చెల్లింపు చట్టం 15 వ సెక్షన్ హైదరాబాద్ రాష్ట్రం సంస్థల చట్టం 37 వ సెక్షన్ ప్రకారం జారీచేసిన ఉత్తర్వులపై అపీళ్ళు, వేతనాల చెల్లింపు చట్టం 17 వ సెక్షన్ ప్రకారం పురస్కరించుకొని ఉండాలని ఈ హైకోర్టు దివాన్ బెంచిలో తీర్పు చెప్పినది.

హైదరాబాద్ చేనేత పారిశ్రామికుల కేంద్ర సహకార సంఘం దాఖలు చేసిన రెండు రిట్ దరఖాస్తులను అనుమతిస్తూ తీర్పు చెబుతూ పైవిధంగా పేర్కొన్నది. వేతనాల చెల్లింపు చట్టం అమలు జరిపే అధికారి ఇచ్చిన ఉత్తర్వులపై సహకార సంఘం సిటీ సివిల్ కోర్టుకు అపీలు చేసినది. ఆ అపీలును విచారించే అధికారం తమకు లేదని సిటీ సివిల్ కోర్టు తీర్పు చెప్పినది. దానిపై సహకార సంఘం హైకోర్టులో రిట్ దరఖాస్తులను దాఖలు చేసినది.

శ్రీయుతులు డి. యస్. దేశ్‌ముఖ్, కె. ఎం. కర్మ, వి. శ్రీరాములు దరఖాస్తుదారుల ఎదిగిన ఎదురు ఎదిగిన ప్రతి తన్యాయవాది వాదించారు.

ఉస్మానియా

బి.వి.ఎస్.సి., బి.ఇడి. ఫలితాలు

B.V. Sc. & A.H. (I, II, III & IV) SEPT, 1961

Following is the Provisional List of successful candidates:—

I EXAMINATION

Following have completed the examination:—

Roll Nos. 13 14 20 22 23 24 25 26 27 28 29 30 31 33 34 35 36 37 38 39 40 42 43 44.

Following have passed in the subject(s) mentioned against their Roll Nos.—

Roll Nos. 1 8 9 11 12 22—Animal Husbandry; 6 Animal Husbandry & Physiology; 7 Anatomy & Physiology; 10 Animal Husbandry & Anatomy; 15 Anatomy.

II EXAMINATION

Roll No. 52 has passed the examination.

Following have completed the examination:—

Roll Nos. 55 57 58 61 62 67 69 70 73 74 76 77 78 79 81 82 83 84 87 90 92 96 97 98.

100 01 02 03 04 05 07 08 09 10.

Following have passed in the subject(s) mentioned against their Roll Nos.—

Roll Nos. 45 71 72 75 Animal Husbandry; 46 47 Animal Husbandry & Parasitology; 48 Animal Husbandry, Physiology & Parasitology; 49 50 53 54 Parasitology; 56 63 Physiology & Parasitology; 64 Animal Husbandry & Anatomy; 66 68 Animal Husbandry & Physiology; 85 86 88 89 Physiology.

III EXAMINATION

Following have passed the examination:—

Roll Nos. 112, 17 21 22 23 25 28.

Following have completed the examination:—

Roll Nos. 131 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 48 49 50 51 52.

Following have passed in the subject(s) mentioned against their Roll Nos.—

Roll Nos. 111 113 116 Animal Husbandry & Pathology etc.; 114 115 Pathology etc.; 119 124 129 130 Animal Husbandry; 120 Materia Medica & Pharmacology.

IV EXAMINATION

Following have passed the examination:—

Roll Nos. 153 54 55 56.

Following have completed the examination:—

Roll Nos. 171 75 77 78 79 82 83 85 86 87 91 92 93 95 97 98 99.

200 01 02 04 05 06 07 08 09.

Following have passed in the subject(s) mentioned against their Roll Nos.—

Roll Nos. 157 159 Medicine & Surgery; 158 162 166 167 176 Surgery; 160 163 180 181 Medicine; 169 172 173 184 189 Animal Husbandry.

B.Ed. EXAM. RESULTS

Results of B.Ed. (New & Old) Examination, September 1961.

Following is the Provisional List of successful candidates:—

B.Ed. (NEW)

Roll Nos. 1 P II; 2 T III, P II.

Following have passed in Theory in Second Division and completed the examination:—

Roll Nos. 13 45 48.

Following have passed in Theory in Third Division and completed the examination:—

Roll Nos. 4 5 9 10 16 18 19 20 21 22 23 25 27 28 31 32 35 36 38 39 42 43 44 47 50.

B.Ed. (OLD)

Roll No. 74 has passed in Practical in Third Division.

Following have passed in Theory in Third Division and completed the examination:—

Roll Nos. 51 53 55 58 61 62 63 64 65 69 70 71 72 75 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 91 93 94 95 96 97 98.

100 03 04 05 06 07 08 10 11 12 14.

Result of Roll No. 73 will be announced later.

Printed by K. R. Pattabiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press, 36 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

కాంగ్రెస్ ఎన్నికల సంఘ సమావేశం వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 9

త్రొమ్మిది లోక్‌సభ స్థానాలకు, రెండు అసెంబ్లీస్థానాలకు పార్టీఅభ్యర్థుల పేర్లను ఖాయపర్చటానికి నేటి సాయంకాలం ఇక్కడ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మల్లింపూడి పల్లంరాజు నివాసంలో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలసంఘం నవంబర్ 17 వ తేదీనాటికి వాయిదా పడింది.

ఉపాధ్యక్ష విషయంలో ప్రత్యేక పరిశీలన మరియు తమకు సిఫార్సులను ఇవ్వవలసిన నిమిత్తం ఈ సమావేశాన్ని వాయిదా వేయవలసి వచ్చినది.

అభ్యర్థుల జాబితా: లోక్‌సభ: రాజమండ్రి గుడివాడ, విజయవాడ గుంటూరు తెనాలి, ఒంగోలు, మార్కాపురం, నరసరావుపేట, హైదరాబాదు సిటీ అసెంబ్లీ: నాగర్‌కర్నూలు ఖమ్మం మూడు.

నేటి సమావేశానికి ఏ. ఐ. సి. సి. పరిశీలకులు శ్రీ శాస్త్రి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రదేశ్ ఎన్నికల సంఘ సభ్యులు అందరూ హాజరైనారు.

హుస్సేన్‌సాగర్ వద్ద మత్స్య ప్రదర్శన

హైదరాబాదు, నవంబర్ 8

హుస్సేన్ సాగర్‌లో మత్స్య కేంద్రంలో మత్స్య ప్రదర్శనాన్ని, చేపల పెంపకం పథకాన్ని నవంబర్ 11 నుంచి 17 వరకూ జరుపుతారు.

ప్రదర్శనను కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్ర మత్స్య శాఖవారూ కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రదర్శనాధ్యక్షులు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి వారు ప్రారంభోత్సవం చేసారు.

(పి. టి. ఐ)

శాంతి - ఎగ్జిబిషన్ ఫోన్ : 4553

22 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)

1962 జనవరి 1 వ తేదీనుంచి ఫిబ్రవరి 10 వ తేదీవరకు

బ్రహ్మాండమైన బహుళార్థసాధక ప్రదర్శనం

1000 కి పైగా స్టాల్స్ — రు 80 లక్షలకు పైగా వ్యాపారంలో మారకం జరుగును

మీ స్టాల్స్ కోసం ఇప్పుడే నమోదు చేసుకోండి

స్టాల్స్ కోసం దరఖాస్తులను తీసుకునే అఖరు తేదీ 1961 నవంబరు 30

వివరాలకు

గౌ. కార్యదర్శి, ఎగ్జిబిషన్ సొసైటీ, హైదరాబాద్

2 వ దిగ్విజయవారం!

విజయ ప్రొడక్షన్స్ వారి

వరలక్ష్మీ వ్రతం

కాంతారావు, రాజశ్రీ, బాలకృష్ణ, కృష్ణకుమారి, జీవితకుమారి

రీగల్ — ఖైరతాబాద్

3 ఆటలు: 2.30, 6.00, 9.30

—పూర్తి విడుదల—

నేడు 2-30 గంటలకు మ్యాట్నీతో ప్రారంభం

రాజశ్రీ పిక్చర్స్ వారి

శభాష్ రాముడు

(మూడు రోజులు మాత్రమే)

పి. జి. రాజారావు, కేంగి, రమణమూర్తి, కాంతారావు, ఆర్. జగేశ్వరరావు, దేవిక, గిరిజ, యమ్.ఎన్. రాజం

మాటలు: పి. ఎస్. రామ్ సంగీతం: మంటిపాల.

అశోక్ - హైదరాబాదు

3 ఆటలు: 2.30, 6.00, 9.30

సోమవారం 13-11-61 నుంచి

"అభిమానం"

అమ్మకమునకు

1. హైదరాబాద్‌లో సైఫాబాద్‌లో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ పక్కన అక్కౌంటెంట్ జనరల్ వారి కార్యాలయంయందుకలదు పెదఇల్లు "కాపాడాలి హౌస్సేన్" అమ్మకానికిగలదు ఈ ఆస్తి నగరానికి మధ్యలో ఉన్నది పెద్ద హాలుతో మహాలక్ష్మిగా పెద్ద హాలుతో గాని చెంకోల్పరాలకి అనువైనది

2. కాచిగూడ స్టేషన్ రోడ్‌లో పోలీస్ స్టేషన్ సమీపం ఉన్న రెండు దుకాణాలు. వాటి వెనుకవున్న ఒకటి నెం 3-4-20, 21) మంచి వ్యాపార కేంద్రం ప్రస్తుతం ఇవి తన కాలో ఉన్నవి రిజిస్ట్రేషన్ సమయంలో విడిపించబడును ది ఇతర వివరాలకు:

అలీ బ్రదర్స్

గాంధీబజార్ రోడ్, హైదరాబాద్

ఫోన్: 5150

నేడే 2 45 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

కమల్ బ్రదర్స్ వారి వినోదాత్మక సాంఘిక చిత్రం

అనుమానం

(తెలుగు)

1960 సంవత్సరంలో రాష్ట్రపతి బహుమతి పొందిన చిత్రం

నటీనటులు: పద్మిని, శివాజీగణేశన్, ఎమ్ ఎన్. రాజం

దర్శకత్వం కృష్ణన్ పంజు — సంభాషణలు, పాటలు అనిసెట్టి

స్టూడియో: ఎ. వి. ఎమ్

ప్రభాత్ - హైదరాబాద్ * చిత్ర - సికిందరాబాద్

ప్రతి రోజు 3 ఆటలు; 2-45, 6-15, 9-30

లక్ష్మి * తీరందాజ్ * హనుమాన్ * రాజరామేశ్వర్

వరంగల్ కరీంనగర్ మహబూబ్‌నగర్ నిర్మల్

—: కర్ణాటక ఫిల్మ్ లిమిటెడ్, సికిందరాబాద్ వారి విడుదల :—

నేడే దేశమంతటా మధ్యాహ్నం 12-15 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

కల్లా కపటం ఎరుగని ఈ అమాయక ప్రజల అత్యల్ప సంతోషాలకు క్షణభంగురమైన వీరి ప్రేమాభిమానాలు. హృదయపూర్వక ఆనందాలకు హృదయ విదారకమైన వీరి ఆర్తనాదాలు. బాధలకు అతీతులుగా శేలికపట్ట మనస్సులో గృహోన్ముఖులవుతారు

సిటిజన్స్ ఫిల్మ్స్ వారి

గంగా జమున

(టెక్నికలర్)

సంగీతం నౌషాద్ — దర్శకత్వం నితిన్ బోస్ — పాటలు షకీల్ బదాయుని

నటీనటులు: దిలీప్‌కుమార్, వైజయంతీమాల నాసిర్‌ఖాన్, కన్హయ్యాలాల్ అన్వర్ హుస్సేన్, లీలాచిట్నీస్, బేబీనాజ్, రామ్‌కుమార్, అకాశ్‌దీప్ బేబి అరుణ, పర్వీన్‌పంత్, హెలెన్

సంభాషణలు: వజాహత్ మీర్జా — ఛాయాగ్రహణం: వి. బాబాసాహెబ్ — శబ్దగ్రహణం: ఎమ్. ఐ. ధరమ్‌సీ

కూర్పు: హృషికేశ్ ముఖర్జీ, దాన్‌భాయ్‌మాడె — కళ: సుధేందురాయ్

నృత్యములు: హీరాలాల్ — అలంకరణ: సరోష్ మోది — ప్రొడక్షన్ కంట్రోలరు: ప్రేమ్‌జీ

పాలెస్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికిందరాబాద్ కమల్ - హైదరాబాద్

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-45

సోమవారం 13-11-61 నుంచి మూడు థియేటర్లలో 3-15కు మ్యాట్నీగలదు

ఎడ్వాన్సుబుకింగ్ పగలు 10-00 మొదలు 1-00 వరకు తిరిగి మామూలు ఆటల సమయాలలోను గలదు

డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిల్మ్స్, 153 రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్